
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం । 26 । ఆగస్టు । 2025



21,663 క్యూసెక్కుల వరద

సోమశిల జలాశయానికి సోమవారం 21,663 క్యూసెక్కుల వరద వస్తోంది. డెల్టాకు 1850, ఉత్తర కాలువకు 340, కండలేరుకు 10,100 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.1,03,360
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.9,310
3 శాతం జీఎస్టీతో	రూ.9,589
సవర (8 గ్రా)	రూ.76,712

గరిష్టం/కనిష్టం
33.8 /28.1

వాతావరణం

జిల్లాలో మంగళవారం వాతావరణం అక్కడక్కడ మేఘావృతంగా ఉంటుంది. చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది. సోమవారం గాలిలో తేమ 56 శాతంగా నమోదైంది.

న్యూస్‌రీల్

జగన్‌ను కలిసిన కాకాణి



జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పూజితారెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): మాజీమంత్రి, నెల్లూరు ఉమ్మడి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఆయన కుమార్తె రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితారెడ్డి తాడేపల్లిలో సోమవారం వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

జగన్‌ను కలిసిన ఎమ్మెల్సీ



మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తాడేపల్లిలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. జిల్లాలో రాజకీయ పరిస్థితులు, పార్టీని బలోపేతం చేసే అంశాలపై చర్చించారు. ఈ మేరకు ఎమ్మెల్సీ చంద్రశేఖరరెడ్డికి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై వైఎస్ జగన్ కొన్ని సూచనలు చేశారు.

మూడు శాఖల అధికారులకు మెమోలు

నెల్లూరు(అర్బన్): ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సకాలంలో పరిష్కరించకుండా ఎక్కువ పెండింగ్‌లో ఉంచారంటూ మూడు ప్రభుత్వ శాఖల అధికారులకు మెమోలు జారీ చేయాలని కలెక్టరేట్ అధికారులను కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలపై శాఖల వారీగా కలెక్టర్ ఆనంద్ సమీక్షించారు. దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్, విద్యాశాఖ, వక్ఫ్‌బోర్డు శాఖలు వారి పరిధిలోని అర్జీలను పరిష్కరించడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. వీరికి మెమోలు జారీ చేస్తున్నట్టు తెలిపారు. మిగతా శాఖల అధికారులు కూడా అర్జీల విషయంలో నిర్లక్ష్యం చేస్తే వారిపైనా కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

అదనపు విధులపై సచివాలయ ఉద్యోగుల రివర్స్



తహసీల్దార్‌తో వాగ్వావాదం పడుతున్న సచివాలయ సిబ్బంది

వింజమూరు (ఉదయగిరి): ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వులకు విరుద్ధంగా తమను అదనపు విధులు నిర్వర్తించమంటే చేయబోమంటూ గ్రామ సచివాలయ ఉద్యోగులు ఎదురు తిరిగారు. వింజమూరు తహసీల్దార్ హమీద్‌తో వాగ్వాదానికి దిగారు. వింజమూరు మండలంలోని వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న సచివాలయ సిబ్బందికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ విధులు నిర్వహించాలంటూ తహసీల్దార్ ఆదేశాలిచ్చిన నేపథ్యంలో సోమవారం సచివాలయ సిబ్బంది తహసీల్దార్ హమీద్‌ను ప్రశ్నించారు. ప్రభుత్వ జీఓలో వీఆర్వోలు, వీఆర్ఏలు, సచివాలయ సర్వేయర్లు మాత్రమే కార్డులు పంపిణీ చేయాలని ఉత్తర్వులు ఉన్నప్పటికీ సచివాలయ సిబ్బందికి ఈ విధులు కేటాయించడం ఏమిటని తహసీల్దార్‌ను నిలదీశారు. ఇప్పటికే అనేక సర్వేలతోపాటు విధుల భారాన్ని మోస్తున్నామని, వెంటనే ఈ విధుల నుంచి తమను తొలగించాలని కోరారు. దీనికి తహసీల్దార్ స్పంది స్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఉద్యోగి కేటాయించిన విధులు నిర్వహించాల్సిందేనని స్పష్టం చేశారు. దీంతో తహసీల్దార్, సిబ్బంది మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యా దు చేస్తానని తహసీల్దార్ హెచ్చరించడంతో సచివాలయ సిబ్బంది వెనుదిరిగారు.

సర్కారు రాక్షసం

దివ్యాంగులపై నిర్దయ

దివ్యాంగులపై కూటమి సర్కార్ రాక్షసత్వాన్ని ప్రదర్శిస్తోంది. నడవలేని కాళ్లను, చూడలేని కళ్లను, మంచం మీదే పడి పోరాడుతున్న వారిని కూడా విడిచి పెట్టలేదు. రెండు.. మూడు దశాబ్దాల నుంచి తీసుకుంటున్న పింఛన్లు ఒక్కసారిగా తొలగించి వేలాది మందిని రోడ్డున పడేసి కర్కశాన్ని చాటుకుంది. పింఛన్ల మొత్తం పెంచుతామంటూ హామీలిచ్చి ఆశలు రేకెత్తించిన ప్రభుత్వం, అధికారంలోకి రాగానే నిర్దాక్షిణ్యంగా తొలగించడం దివ్యాంగుల గుండెల్లో మంట రేపింది. ఆర్థిక భారం తగ్గించుకోవడమే లక్ష్యంగా మానవత్వాన్ని మర్చిపోయిన ప్రభుత్వం బలహీనుల బతుకుపై కత్తి పెట్టింది. సాయం లేనిదే బతకలేని, భుక్తి కోసం ఎదురుచూసే దివ్యాంగులకు కన్నీటి చుక్కలే మిగిలాయి. లేవలేని వారు, పని చేయలేని వారు, మందులు కొనుక్కోడానికి కూడా పింఛన్‌పైనే ఆధారపడే వారు సర్కారు నిర్దయకు కంటతడి పెట్టుకుంటున్నారు.



➡ తెలుగురాయపురం గ్రామానికి చెందిన సోక పెంచలమ్మకు ఎడమ కన్ను పూర్తిగా కనిపించదు. కాలు విరిగింది. 20 ఏళ్లుగా దివ్యాంగుల పెంఛన్ తీసుకుంటోంది. పింఛన్ ద్వారా వచ్చే నగదుతో జీవనం సాగిస్తోంది. అధికారులు 40 శాతం అంగవైకల్యం చూపించి పింఛన్ రద్దు చేశారు. పింఛన్ నగదు రాకపోతే నా పరిస్థితి ఏమిటని పెంచలమ్మ కన్నీరు పెటుకుంది.



➡ చిన్నగోపవరం గ్రామానికి చెందిన పలకొండ సాత్వికకు చెవుడు. 15 ఏళ్ల నుంచి దివ్యాంగుల పింఛన్ తీసుకుంటోంది. ప్రస్తుతం రీవెరిఫికేషన్‌లో పింఛన్ తొలగించారు.

- 33 వేల మందికి నోటీసులు
- 4,215 పింఛన్ల తొలగింపు
- బతుకు అగమ్యగోచరం

నెల్లూరు(పొగతోట): కూటమి సర్కార్ దివ్యాంగుల్లో బతుకు ధైర్యాన్ని చంపేసింది. ఆసరా ఆశలపై కొత్త దెబ్బ కొట్టింది. విధి వంచితులను ఆదుకుంటామని నయ వంచనకు చేస్తోంది. 20, 30 సంవత్సరాల నుంచి పింఛనే జీవనాధారంగా బతుకుతున్నారు. అటువంటి వేలాది పింఛన్లను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా తొలగించి రోడ్డున పడేలా చేసింది. దివ్యాంగులనే కనికరం లేకుండా నడవలేని వారు, మంచంలో ఉన్న వారి పింఛన్లను తొలగించింది. చంద్రబాబు అధికారంలోకి రావడానికి ఇష్టారీతిన హామీలిస్తారు.. అమలు చేసేటప్పుడు కోతలు విధించడం ఆయనకు రివాజే.

గతంలోనూ చంద్రబాబు కోతలే..

జిల్లాలో సుమారుగా 33 వేల మంది దివ్యాంగులు ఉన్నారు. వీరిలో అత్యధిక మంది రెండు.. మూడు దశాబ్దాలుగా పింఛన్లు తీసుకుంటున్నారు. ప్రతి నెల రూ.75 పింఛన్లు తీసుకునే వీరికి వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక వృద్ధులు, వింతంతువులకు రూ.200 దివ్యాంగులకు ప్రత్యేకంగా రూ.500 పింఛన్ పెంచారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ల మొత్తాన్ని రూ.1,000, రూ.1,500లకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇవ్వడంతో, తాము అధికారంలోకి వస్తే అంతే ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. అధికారంలోకి రాగానే చెప్పిన విధంగా పింఛన్లు పెంచి.. కొన్ని నెలల తర్వాత అర్హులైన లక్షల మంది పింఛన్లు కోత విధించారు. ఆ తర్వాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్లీనరీలో తాము అధికారంలోకి వస్తే పింఛన్ల మొత్తాన్ని రెట్టింపు చేస్తానని హామీ ఇవ్వడంతో.. 2019 ఎన్నికలకు రెండు నెలల ముందు హడావుడిగా పింఛన్లు పెంచామంటూ చంద్రబాబు గప్పాలు కొట్టుకున్నారు.



తన పింఛన్ పునరుద్ధరించాలని వినతిపత్రం ఇచ్చేందుకు చేతికర్రల సహాయంతో కుంటుకుంటూ కలెక్టరేట్‌కు వచ్చిన దివ్యాంగుడు

ఇంకా కోతలు పెట్టేందుకు పన్నాగాలు

ఇప్పటికే వేలాది పింఛన్లను ఆగస్టు నెలలో తొలగించిన కూటమి సర్కార్ ఇంకా వృద్ధులు, ఒంటరి మహిళలు ఇతర పింఛన్లను కూడా తొలగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. 6 స్టెప్ పరిశీలన పేరుతో ఇతర పింఛన్లను తొలగించే ప్రక్రియకు కూటమి సర్కార్ పన్నాగాలు పన్నుతోంది. దివ్యాంగుల పింఛన్ల తొలగింపు ఆందోళనలను, రోదనలు, ధర్నాలు సర్దుమణిన తర్వాత వృద్ధులు, ఒంటరి మహిళల పింఛన్లు తొలగించాలని నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి త్వరలో ఉత్తర్వులు విడుదల చేసే అవకాశం ఉంది.

ఈ నెలకు కొంతమందే..

తాజాగా అధికారంలోకి రావడానికి దివ్యాంగులకు రూ.15 వేలు పింఛన్లు ఇస్తామని హామీలిచ్చారు. ఏడాది పాటు హామీ మేరకు పింఛన్లు ఇచ్చిన చంద్రబాబు తర్వాత కోతలు మొదలు పెట్టారు. రకరకాల కారణాలు చూపించి దివ్యాంగులనే మానవత్వం మరిచి 1611 దివ్యాంగుల పింఛన్లను వృద్ధాప్య పింఛన్లకు మార్పు చేశారు. మంచంలో లేవలేని స్థితిలో ఉంటూ రూ.15 వేలు తీసుకుంటున్న 597 మందికి దివ్యాంగుల పింఛన్లకు మార్పు చేశారు. 4,215 పింఛన్లను పూర్తిగా తొలగించారు. ప్రభుత్వంపై ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు పరిశీలనతో పింఛన్లను తొలగించి దివ్యాంగుల కడుపు కొట్టింది. రెండు కాళ్లు లేని వారు, ఒక కన్ను లేని వారు, ఒక కాలు లేని దివ్యాంగులు, లేవలేక అన్ని మంచంలోనే ఉండే వారి పింఛన్లను కూటమి సర్కార్ తొలగించింది.



పింఛన్ పునరుద్ధరణకు సహాయకులతో..



కలెక్టరేట్‌కు వచ్చిన దివ్యాంగురాలు, వృద్ధుడు

అన్నవరం క్వారీలోని అవినీతిని వెలికితీస్తాం

- అక్రమ కేసులకు భయపడం
- 'చలో అన్నవరం' కార్యక్రమానికి శ్రీకారం
- పోలీసులే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు
- ప్రతాప్‌కుమార్‌రెడ్డికి అండగా ఉంటానని జగన్ నా మాటగా చెప్పమన్నారు
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

కావలి (జలదంకి): కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి అవినీతి సామ్రాజ్యం అన్నవరం క్వారీలో అక్రమాలను వెలికితీస్తాం, మనీ స్కీమ్ స్కామ్‌లో పోలీసులతో సహా అందరి పాత్రను బయటకు తీసేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించే విధంగా అవసరమైతే న్యాయస్థానం ద్వారా పోరాటం చేస్తామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెప్పారు. కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై అక్రమ కేసులకు టీడీపీ పన్నాగం పన్నిందని, అవినీతిని ప్రశ్నిస్తే పోలీసులతో అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని, కేసులకు భయపడే వ్యక్తులం కాదన్నారు. దీనికి కారణమైన ప్రతి ఒక్కరి తాట తీస్తామని హెచ్చరించారు. సోమవారం కావలిలోని ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రతాప్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కాకాణి మాట్లాడుతూ ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై పెట్టిన అక్రమ కేసు విషయం తెలుసుకున్న తమ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో బాధపడ్డారని, అన్నిటికి ధైర్యంగా ఉండాలని నామాటగా చెప్పమన్నారని చెప్పారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయమని, ప్రజల గొంతుకై పోరాడాలని జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలే లక్ష్యంగా కూటమి అవినీతి, అక్రమాలను ఎండగడుతున్నామన్నారు. కావలిలో ప్రతాప్‌కుమార్‌రెడ్డి కూడా ప్రస్తుత ఎమ్మెల్యే అరాచకాలు, అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. అన్నవరం క్వారీలో అక్రమ మైనింగ్ జరుగుతున్న విషయం జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా తెలుసన్నారు. దీనిపై కలెక్టర్‌తో పాటు అధికారులు కూడా ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. అన్నవరం అక్రమ మైనింగ్ విషయాన్ని వెలుగులోకి తెచ్చేందుకు రాష్ట్రంలోని మా నాయకులు, కార్యకర్తలతో కలిసి త్వరలో 'చలో అన్నవరం' కార్యక్రమానికి శ్రీకారం చుడుతామన్నారు. కావలిలో జరిగిన మనీ స్కామ్‌లో ఎవరు ఎంత దోచుకున్నారో వెలికితీసి ప్రజలకు వివరిస్తామన్నారు. అక్రమ కేసులపై న్యాయంగా పోరాటాలు చేస్తామన్నారు. జిల్లాలో పోలీసు యంత్రాంగం నిర్వీర్యం అయిందని, టీడీపీ ఎమ్మెల్యేలు చెప్పిందే వేదమన్నట్లు అక్రమ కేసులు పెడుతూ, చివరకు కుటుంబ సభ్యులను కూడా వేధిస్తున్నారన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాకాణి, చంద్రశేఖర్‌రెడ్డి

ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎలాంటి వారో ప్రస్తుత ఎమ్మెల్యే కృష్ణారెడ్డికి బాగా తెలుసన్నారు. కావలి ఎంతో ప్రశాంతంగా ఉంటుందని, ఇక్కడ ఎంతో మంది వ్యాపారస్తులు, ఉద్యోగులు స్నేహపూరితంగా ఉంటారన్నారు. అలాంటి కావలిలో అరాచకాలు పెరిగాయన్నారు. అక్రమంగా కేసులు పెడుతున్నారని, దీనికి ఫలితం అనుభవించక తప్పదన్నారు. పోలీసులు కూడా అత్యుత్సాహం చూపుతున్నారని. శాంతి భద్రతలను గాలికొదిలేసి కూటమి నాయకులు తప్పుడు కేసులకు జీవం పోస్తున్నారని మండిపడ్డారు. అమావాస్య తరువాత పౌర్ణమి వస్తుందని, అలాగే ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులు పటాపంచలు అవుతాయన్నారు. డ్రోన్‌తో అక్రమ మైనింగ్‌ను వీడియోలు తీస్తే పోలీసులు హత్యాయత్నం, అట్రాసిటీ కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాకాణి కుమార్తె పూజిత, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందింటి కామరాజు, పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు కనమర్లపూడి వెంకటనారాయణ, నాయకులు మద్దిబోయిన వీరరఘు, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, జంపాని రాఘవులు, కుందుర్తి కామయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బార్లకు దరఖాస్తులు నిల్

- నేటితో గడువు పూర్తి

నెల్లూరు (క్రైమ్): రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన బార్ పాలసీకి స్పందన కొరవడింది. దరఖాస్తుల దాఖలు ప్రక్రియ మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ముగియనుంది. అయినప్పటికీ జిల్లాలో ఇప్పటి వరకు ఒక్క దరఖాస్తు కూడా దాఖలు కాకపోవడంతో ఔత్సాహికుల కోసం ఎక్సైజ్ అధికారులు ఎదురు చూస్తున్నారు. జిల్లాలో ఓపెన్ కేటగిరీ కింద 50 బార్‌లకు ఈ నెల 18వ తేదీన నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దాఖలు చేయొచ్చు. అందుకు అవసరమైన అన్నీ ఏర్పాట్లను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు ఏర్పాటు చేశారు. దరఖాస్తుల దాఖలు ప్రక్రియ మంగళవారంతో ముగియనుండగా సోమవారం సాయంత్రం వరకు ఒక్క దరఖాస్తు కూడా దాఖలు కాలేదు.

ముందుకురాని వ్యాపారులు

నూతన బార్ పాలసీపై మద్యం వ్యాపారులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బార్లకు ఇచ్చే మద్యంపై అదనపు పన్ను, నాలుగు దరఖాస్తుల తప్పనిసరి, చీప్ లిక్కర్ (99) ఇవ్వకూడదని నిబంధన తదితరాల వల్ల తాము ఆర్థికంగా నష్టపోతామని, దీంతో తాము లాటరీలో పాల్గొనేది లేదని ఇప్పటికే వ్యాపారులు ఎక్సైజ్ అధికారులకు తెలియజేశారు. దీంతో ఎక్సైజ్ అధికారులు ఎలాగైనా దరఖాస్తులు దాఖలయ్యేలా బడా పారిశ్రామికవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వివిధ వ్యాపార దిగ్గజాలతో మంతనాలు చేస్తున్నారు. నూతన బార్ పాలసీతో మంచి లాభాలు వస్తాయనీ, దరఖాస్తు చేసుకునే వారికి ఐటీ మినహాయింపు ఉంటుందని ఇలా అనేక విధాలుగా చెబుతున్నప్పటికీ ఒక్క దరఖాస్తు కూడా దాఖలు కాలేదు. చివరి రోజూ కూడా రఖాస్తులు పడే పరిస్థితి లేనట్లు తెలుస్తోంది.

క్రికెట్ అసోసియేషన్‌లో కేటుగాళ్లు

- బలైపోతున్న క్రీడాకారులు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): క్రికెట్ మైదానంలో ప్రతిభ చూపి ఉన్నత స్థాయికి ఎదగడానికి ఉపయోగపడే క్రికెట్ అసోసియేషన్‌లో కేటుగాళ్ల చర్యలతో క్రీడాకారులు బలైపోతున్నారు. నెల్లూరు జిల్లా క్రీడా అసోసియేషన్ తీరుపై సోమవారం ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలోని జిల్లా క్రికెట్ క్రీడా ప్రాంగణంలో క్రీడాకారుల తల్లిదండ్రులు అసోసియేషన్ నాయకుల మధ్య వాగ్వాదంతో అనేక విషయాలు బయటకు వచ్చాయి. క్రికెట్ అసోసియేషన్ నేతలు చెప్పే సమాధానాలపై సంతృప్తి చెందకపోవడంతో గందరగోళం నెలకొంది.

నెల్లూరుకు చెందిన అల్లారెడ్డి సుధాకర్ కుమార్తె సాత్వికారెడ్డి క్రికెట్ అండర్–19 టీంలో వైజాగ్‌లో జరిగిన సౌత్‌జోన్‌కు సెలెక్ట్ అయింది. జిల్లా అండర్–19 టీంలో సెకండ్ ప్లేస్‌లో ఉన్న తన కుమార్తెను ఆడనివ్వకుండా బయట జిల్లాల నుంచి వచ్చిన అల్లా సహారా అనే ఇద్దరు అమ్మాయిలను టీం తరఫున సౌత్‌జోన్ టీంలో ఆడించారని, మన జిల్లా అసోసియేషన్‌లో ఉన్న సాత్వికారెడ్డిని ఆడించకుండా వారిద్దరిని ఆడించడం ఏమిటని ప్రశ్నించారు. దీంతో డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాసులురెడ్డి ఇష్టముంటే ఆడండి లేకపోతే వెళ్లండనంతో గొడవ ప్రారంభమైంది. ఈ క్రమంలో శ్రీనివాసులురెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ జనరల్ మేనేజర్ భానుప్రకాష్‌రెడ్డిని అడగమని తప్పించుకున్నారు. భానుప్రకాష్‌రెడ్డి రెచ్చిపోయి మీ అమ్మాయి ఆడలేదా, రికార్డ్స్ మీకు తెలియదా అంటూ వారిపై ఎదురు మాటల దాడి చేశారు. దీంతో క్రీడాకారుల తల్లిదండ్రులు అసలు అసోసియేషన్‌కు, నీకు ఏం సంబంధం, నువ్వెలా మమ్మల్ని ప్రశ్నిస్తావు, సమాధానాలు చెప్పాల్సింది సెక్రటరీ కదా అంటూ వాగ్వాదానికి దిగారు. పోలీసులు రావడంతో వివాదం సద్దుమణిగింది.

వెల్లువెత్తుతున్న ఆరోపణలు

జిల్లా క్రికెట్ అసోసియేషన్ మీద క్రికెట్ ఆడుతున్న తల్లిదండ్రులు పలు ఆరోపణలు చేశారు. క్రికెట్ అసోసియేషన్ బైలాస్‌లో లేని జనరల్ మేనేజర్ పదవిని భానుప్రకాష్‌రెడ్డికి ఇవ్వడం వల్లే అనేక అక్రమాలు జరుగుతున్నాయన్నారు. జట్ల ఎంపికలో ఇతర జిల్లాల బాయ్స్ అండ్ గర్ల్స్ క్రీడాకారులను ఎంపిక చేయడం, టోర్నమెంట్‌లకు వెళ్లేటప్పుడు భానుప్రకాష్‌రెడ్డికి ఇష్టమైన కోచ్‌లు, మేనేజర్లను పంపడం, అక్కడ ఎవరితో ఫస్ట్ జోన్, సెకండ్ జోన్, ఎవరెవరిని ఆడించాలో ఆయన ఫోన్ ద్వారా చెప్పడం, అక్కడ ప్రతిభ గల క్రీడాకారులను ఆడించకపోవడం చూస్తే అనేక అనుమానాలు వస్తున్నాయన్నారు. ఆయన ఏ లాభం చూసుకుని ఇతర జిల్లాల క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసి ఆడిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. అండర్–19, అండర్–16, అండర్–23 ఇలా ఏ జట్టులోనైనా 15 మంది సభ్యులను కాకుండా 20 మందిని ఎంపిక చేసి పంపిస్తున్నారని ఆరోపించారు. అసోసియేషన్‌లో ఏసీఏ ఆమోదం లేకుండానే కోశాధికారిగా హైదరాబాద్‌కు చెందిన కంప్యూటర్ కంపెనీ యజమానిని పెట్టడం, డబ్బులు స్వాహా చేయడమే లక్ష్యంగా నాయకులు వ్యవహరిస్తున్నారని క్రీడాకారుల తల్లిదండ్రులు విమర్శలు చేశారు.




ఫిర్యాదు చేస్తున్న క్రీడాకారుల తండ్రులతో మాట్లాడుతున్న అసోసియేషన్ నాయకులు


సాక్షి స్పెల్‌బీ, మ్యాథ్ బీ, చిన్నారుల ప్రతిభకు పట్టం

సాక్షి మీడియా గ్రూప్ అధ్వర్యంలో జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు పాఠశాలల వారీగా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు.

రిజిస్ట్రేషన్స్ చివరి తేదీ సెప్టెంబర్ 10, 2025

కేటగిరీ-1లో 1,2 తరగతులు, కేటగిరీ-2లో 3,4 తరగతులు, కేటగిరీ-3లో 5,6,7 తరగతులు, కేటగిరీ-4లో 8,9,10 తరగతుల వారికి. కేటగిరీల వారీగా బహుమతులతో పాటు చాంపియన్ స్కూల్ ట్రోఫీ, విజేతలకు మెడల్స్, పాల్గొన్న విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేస్తారు.





సాక్షి స్పెల్‌బీకి నాలుగు రౌండ్లు, నాలుగు కేటగిరీలు
మొదటి రౌండ్ పాఠశాల ద్వారా రిజిస్టర్ చేసుకున్న వారికి ప్రిలిమినరీ పోటీలు పాఠశాలల్లోనే జరుగుతాయి. రాతపూర్వకంగా రెండో రౌండ్ (క్వార్టర్ ఫైనల్స్) మూడో రౌండ్ (సెమీ ఫైనల్స్) నాలుగో రౌండ్ ఫైనల్స్ మౌఖిక పరీక్ష జరుగుతాయి.

సాక్షి మ్యాథ్ బీకి మూడు రౌండ్లు, నాలుగు కేటగిరీలు
మొదటి రెండు రౌండ్లు పాఠశాల ద్వారా రిజిస్టర్ చేసుకున్న వారికి ప్రిలిమినరీ పోటీలు పాఠశాలల్లో జరుగుతాయి. రాతపూర్వకంగా రెండో రౌండ్‌లో సెమీ ఫైనల్స్, మూడో రౌండ్ ఫైనల్స్ మౌఖిక పరీక్ష జరుగుతాయి. మొదటి రౌండ్ తప్ప మిగతా రౌండ్స్ సాక్షి నిర్ణయించిన వేదికల్లో జరుగుతాయి.

విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తారు | రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 250, మరిన్ని వివరాల కోసం.. (ఉ.10 గం.ల నుంచి సా. 6 గం.ల మధ్య సంప్రదించగలరు)

www.arenaoneschoolfest.com వెబ్‌సైట్లో సంప్రదించవచ్చు.
040- 23256134 / 9505551099 / 9705199924 కు కాల్ చేయవచ్చు.

అర్జీలిచ్చి.. కనికరించాలని కోరి..

- కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక
- 486 వినతుల అందజేత



అర్జీలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్, అధికారులు

నెల్లూరు రూరల్: 'చాలా దూరం నుంచి వచ్చామయ్యా. మాపై కనికరం చూపి సమస్యల్ని పరిష్కరించండి' అని ప్రజలు కోరారు. నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. కలెక్టర్ ఆనంద్, జేసీ కె.కార్తీక్, డీఆర్వో హుస్సేన్ సాహెబ్, జెడ్పీ సీఈఓ మోహన్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి అర్జీలను స్వీకరించారు. మొత్తం 426 అర్జీలందాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 166, మున్సిపల్ శాఖవి 41, సర్వేవి 46, పంచాయతీ రాజ్ శాఖవి 66, పోలీస్ శాఖవి 67, సెర్ప్ శాఖవి 12 తదితరాలున్నాయి. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. వైద్యారోగ్య శాఖ మెడికల్ క్యాంపు నిర్వహించింది.

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు



మాట్లాడుతున్న మహిళలు తదితరులు

దగదర్తి గ్రామంలో భీమా ధాబాలో మద్యం అమ్మకాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయని, దీంతో రక్షణ లేకుండా పోయిందని దళితవాడకు చెందిన ప్రజలు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ మద్యం తాగిన వారు మహిళలను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. దీనిపై యజమానిని ప్రశ్నిస్తే రౌడీషీటర్ ద్వారా బెదిరిస్తున్నట్లు చెప్పారు. పోలీసులు తమకేం పట్టనట్టు ఉన్నారన్నారు. దళితులమైన తమపై దాడి చేయడం సరికాదన్నారు. యజమాని వినయ్, రౌడీషీటర్ కడియాల సురేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

పంచాయతీ స్థలం ఆక్రమించారు



మాట్లాడుతున్న సర్పంచ్, ఉప సర్పంచ్

పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని కొండాపురం మండలం గుడవల్లూరు టీడీపీకి చెందిన సర్పంచ్ బద్దెపూడి మాచర్ల వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ సదరు భూమిలో బోరు వేసి గ్రామ ప్రజలకు తాగునీరు అందిస్తున్నట్లు చెప్పారు. టీడీపీకి చెందిన చిమ్మిలి శ్రీనివాసులు, చెంచురామయ్య అనే వ్యక్తులు ఆక్రమించి గదుల నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మండల సర్వేయర్‌కు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఉప సర్పంచ్ వేములపాటి మణి కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాసిరకం భోజనం



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

జిల్లాలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్ట్ పద్ధతి కారణంగా విద్యార్థులకు నాసిరకం భోజనం పెడుతున్నారని పీడీఎస్‌యూ నేతలు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు ఎం.సునీల్ మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆరోపించారు. అధికారులు స్పందించి వెంటనే ఈ పద్ధతి మార్చాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నేతలు షేక్ షారుఖ్, కె.ఆశిర్, షేక్ మస్తాన్, నవీన్, హర్ష, హుస్సేన్ పాల్గొన్నారు.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

- ఎస్పీ జి.కృష్ణకాంత్



నెల్లూరు(క్రైమ్): వినాయక ఉత్సవ నిర్వాహకులు గణేష్‌ఉత్సవ్.నెట్ వెబ్‌సైట్‌లో వివరాలను పూర్తి చేసి అనుమతులు పొందాలని ఎస్పీ జి.కృష్ణకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవ అనుమతులను సులభతరం చేసిందన్నారు. వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉత్సవాలను నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని వీలైనంత వరకు మట్టి గణేష్ ప్రతిమలను ప్రతిష్ఠించాలన్నారు. నిర్వాహకులు పూర్తి వివరాలను సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు అందజేయాలన్నారు. బలవంతపు వసూళ్లకు పాల్పడవద్దన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసుకోవాన్నారు. రాత్రి 10 గంటలు దాటిన తర్వాత ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మద్యం అలవాటును ప్రశ్నించారని..

- వాచ్‌మెన్ ఆత్మహత్య



బికాష్ మృతదేహం

నెల్లూరు(క్రైమ్): ఉరేసుకుని వాచ్‌మెన్ ఆత్మహత్య చేసుకున్న ఘటన నెల్లూరులోని ఆచారివీధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నేపాల్ రాజధాని ఖాట్మాండ్‌కు చెందిన బికాష్ (25), శిర్జన కోలి ఏడాది క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ఐదునెలల క్రితం వారు ఉపాధి నిమిత్తం నెల్లూరుకు వచ్చారు. ఆచారివీధిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో బికాష్ వాచ్‌మెన్‌గా, భార్య చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈనెల 24వ తేదీ సాయంత్రం బికాష్ స్నేహితులతో కలిసి మద్యం తాగి అర్ధరాత్రి ఇంటికొచ్చాడు. అనంతరం తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి మాట్లాడుతుండగా వారు ఎందుకు మద్యం తాగావని మందలించారు. భార్య సైతం ఈ అలవాటు ఎందుకు చేసుకున్నావని ప్రశ్నించి భోజనం చేసేందుకు లోనికి వెళ్లింది. ఈక్రమంలో బికాష్ సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకున్నాడు. భోజనం ముగించుకుని హాల్లోకి వచ్చిన ఆమె భర్త ఉరేసుకుని ఉండటాన్ని గమనించింది. పక్కవీధిలో ఉంటున్న తన అన్నయ్యకు జరిగిన విషయాన్ని తెలియజేసింది. అందరూ కలిసి బికాష్‌ను చికిత్స నిమిత్తం రామచంద్రారెడ్డి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. శిర్జన సోమవారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీగంధం చెట్ల నరికివేత



వరికుంటపాడు: మండలంలోని వేంపాడు పంచాయతీ భోగ్యంవారిపల్లిలో రెండు వారాల నుంచి రాత్రివేళల్లో శ్రీగంధం చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికి సొమ్ము చేసుకుంటున్నారు. సర్వే నంబర్ 153/1,154/6లో సుర్తినేని కోటిరత్తమ్మ, భోగ్యం బాలయ్య, భోగ్యం వెంకటమ్మకు చెందిన తోటలో సుమారు రూ.4 లక్షల విలువ చేసే చెట్లను నరికి ఎత్తుకెళ్లారు. భోగ్యంవారిపల్లి సెంటర్‌లో మూడు రోడ్లు కనిపించే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : నెల్లూరు
రికవరీ సెక్షన్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఎ.కె. నగర్, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524004

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇక నుండి "చట్టంగా" సూచిస్తారు) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత : శ్రీ దబ్బుగొట్టు మాధవ మరియు శ్రీమతి మద్దులూరి రోహిణీ దేవి వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ.10,83,378.71 (అక్షరాల పది లక్షల ఎనభై మూడు వేల మూడు వందల డెబ్బై ఎనిమిది రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే) మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 12.06.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని 25.08.2025 వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్, లింగసముద్రం బ్రాంచ్ వారికి తేది.22.08.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.11,09,951.93 (అక్షరాల పదకొండు లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై ఒక్క రూపాయల తొంభై మూడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ప్రకాశం జిల్లా (ఇప్పుడు నెల్లూరు జిల్లా), మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు సబ్ జిల్లా, లింగసముద్రం మండలం, ఎర్రారెడ్డిపాలెం పంచాయితీ, జంగంరెడ్డి కండ్రిక గ్రామం, గ్రామకంఠం, ఎస్. నెం.79/1 నందు మొత్తం 373 3/9 చ॥గ॥ లేదా 3360 చ॥అ॥ విస్తీర్ణంలోని యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: పంచాయితీ రోడ్డు, దక్షిణం: దబ్బుగుంట వరలక్ష్మమ్మ స్థలం, పడమర: దబ్బుగుంట మాధవ ఇల్లు, ఉత్తరం: దబ్బుగుంట వరలక్ష్మమ్మ స్థలం. ఈ హద్దులలో 3360 చ॥అ॥ల లేదా 373 3/9 చ॥గ॥ల ఖాళీ ఇంటి స్థలం అన్ని అనుషంగిక హక్కులతో.

తేది: 25.08.2025, ప్రదేశం: నెల్లూరు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : నెల్లూరు
రికవరీ సెక్షన్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఎ.కె. నగర్, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524004

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

కు:
1. M/s అక్షర ఫుడ్ ప్రొడక్ట్స్, ప్రొప్రయిటర్ : పెళ్ళూరి అనూష, డి.నెం. 4-1633, FCI కాలనీ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524003. (ఋణగ్రహీత)
2. శ్రీమతి పెళ్ళూరి అనూష, M/s అక్షర ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రొడక్ట్ యొక్క ప్రొప్రయిటర్, భర్త : [illegible], డోర్ నెం.4-7-30, [illegible], నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524002 (ఋణగ్రహీత / ప్రొప్రయిటర్)
3. శ్రీమతి పెళ్ళూరి పద్మావతి, భర్త : [illegible], డోర్ నెం.4-7-30, [illegible], నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524002 (హామీదారు & తనఖాదారు)

విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, నెల్లూరు [illegible] బ్రాంచ్ నుండి M/s అక్షర ఫుడ్ ప్రొడక్ట్స్, [illegible] ప్రొప్రయిటర్ : శ్రీమతి పెళ్ళూరి అనూష, [illegible]

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	తేది. నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
[illegible] A/c No.170004628660	రూ. 14,25,00,000/- తేది. 21.11.2022	రూ. 10,00,123.09/-	13.50% [illegible]
[illegible] A/c No.125004048211	రూ. 9,50,000/- తేది. 21.11.2022	రూ. 9,76,405/-	12.00% [illegible]

[illegible] 11.08.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. [illegible] రూ.10,76,528.09/- [illegible] SARFAESI [illegible]

[illegible] ప్లాట్ నెం.16 [illegible] ప్లాట్ నెం.18 [illegible]

తేది: 19.08.2025, ప్రదేశం: నెల్లూరు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

మమ్మల్ని అడిగేదెవరు..!

- ఆరాధనోత్సవాల చివరిరోజు విచ్చలవిడిగా డైమండ్ డబ్బా నిర్వహణ
- యథేచ్ఛగా మద్యం విక్రయాలు



డైమండ్ డబ్బా నిర్వహిస్తూ..

వెంకటాచలం: మండలంలోని గొలగమూడి గ్రామంలో భగవాన్ శ్రీవెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో చివరిరోజు విచ్చలవిడిగా డైమండ్ డబ్బా (జూదం) నిర్వహించారు. ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, తమిళనాడు, కర్ణాటక నుంచి వేలాది సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఆదివారం సాయంత్రం 6 గంటల తర్వాత ఆశ్రమానికి కూతవేటు దూరంలో, తిక్కవరప్పాడు వెళ్లే రోడ్డు పక్కన కొందరు డైమండ్ డబ్బా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున వరకు ఇది కొనసాగింది. నిర్వాహకులు భక్తుల నుంచి భారీగా సొమ్ము చేసుకున్నారు. ఏటా నిర్వహించే ఆరాధనోత్సవాల సందర్భంగా గొలగమూడిలో డైమండ్ డబ్బా నిర్వహించకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టేవారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించేవారు. కానీ ఈసారి పట్టించుకోకపోవడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆరోపణలున్నాయి.

మద్యం అమ్మకాలు

ఆరాధనోత్సవాలకు వచ్చే వేలాది మంది భక్తులను దృష్టిలో ఉంచుకుని గొలగమూడి గ్రామ నలుదిక్కులా మద్యం విక్రయాలు బహిరంగంగానే సాగాయి. గ్రామ పరిధిలో బెల్టుషాపులకు దుకాణాల నిర్వాహకులు కార్లు, ఆటోల్లో మద్యం బాటిళ్లు తీసుకొచ్చి అమ్మకాలు చేయించారు. ఎమ్మార్పీ కంటే రూ.50 అదనంగా అమ్మకాలు చేసి సొమ్ము చేసుకున్నారు. ఉత్సవాల్లో చివరి రెండు రోజులు శని, ఆదివారాల్లో పట్టపగలు బహిరంగంగానే మద్యం అమ్మకాలు చేపట్టినా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోలేదనే విమర్శలున్నాయి.

మోసపోయాం.. న్యాయం చేయండి

- పోలీసుల ఆధ్వర్యంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'
- 93 ఫిర్యాదుల అందజేత



సమస్యను తెలుసుకుంటున్న చిన్నబజారు ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు

నెల్లూరు(క్రైమ్): ఉద్యోగాలిప్పిస్తామని కొందరు.. రుణాలు ఇప్పిస్తామని మరికొందరు.. పెళ్లి పేరిట ఇంకొందరు మోసగించారు. వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. నెల్లూరులోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆత్మకూరు డీఎస్పీ కె.వేణుగోపాల్, చిన్నబజారు ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు నిర్వహించారు. 93 మంది తమ సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ టి.శ్రీనివాసులురెడ్డి, ఎస్బీ – 2 ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరెడ్డి, ఫిర్యాదుల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలు ఫిర్యాదులు

- ఆస్తి రాసివ్వాలంటూ మూడో కుమారుడైన వెంకటేశ్వర్లు, అతని భార్య నన్ను చిత్రహింసలకు గురిచేయడమే కాకుండా ఇంటి నుంచి తరిమేశారు. నా ఇంటికి తాళం వేశారు. నేను బంధువుల వద్ద ఉంటున్నాను. విచారించి న్యాయం చేయాలని కలువాయికి చెందిన ఓ వృద్ధురాలు కోరారు.
- చెడు వ్యసనాలకు బానిసైన నా భర్త నన్ను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. భర్త, అత్తమామలు ఇటీవల నన్ను తీవ్రంగా కొట్టి గాయపరిచారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు.
- విజయవాడకు చెందిన శివయ్య, హరితేజ. అరవింద్‌లు రైల్వే ఉద్యోగులు. నా కుమారుడికి రైల్వే శాఖలో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.6 లక్షలు తీసుకుని మోసగించారని దర్గామిట్టకు చెందిన ఓ వ్యక్తి అర్జీ ఇచ్చాడు.
- నగరానికి చెందిన వినోద్ దంపతులు ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ.లక్ష నగదు, ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకున్నారు. ఉద్యోగం ఇప్పించకుండా నగదు, సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. విచారించి చర్యలు తీసుకోవాలని వేదాయపాళేనికి చెందిన ఓ మహిళ కోరారు.
- నాకు ఓ మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్‌లో గాయత్రి పరిచయమైంది. తాను మలేసియాలోని సీఐఎంబీ బ్యాంక్‌లో పనిచేస్తున్నాని నమ్మించింది. ఆగస్టులో వైజాగ్‌కు వస్తున్నానని అక్కడ పెళ్లి చేసుకుందామని చెప్పింది. నా చేత గ్లోబల్ ట్రేడ్ అనే సైట్‌లో రూ.12 లక్షల పెట్టుబడులు పెట్టించింది. అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిందని లింగసముద్రానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు.
- బాలాజీ నగర్‌కు చెందిన రమేష్ బ్యాంక్ లోన్ ఇప్పిస్తానని నమ్మించి రూ.5.67 లక్షలు తీసుకున్నాడు. లోన్ ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని వేదాయపాళేనికి చెందిన ఓ వ్యక్తి వినతిపత్రం ఇచ్చాడు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

GVK CHINMAYA VIDYALAYA SENIOR SECONDARY SCHOOL
Kothuru (V), Indukurupet(M), SPSR Nellore (Dist.) A.P. Pin : 524314
WANTED TEACHERS
Wanted Graduate Trainted Primary Teachers for the following
Subjects
English, Social, Computer Science, Science & Biology
Interested Candidates can send their resume with relevant copies to : acad@gvkcv.in
Contact Number : 89858 97075

నిమ్మ ధరలు (కిలో)

పెద్దవి : రూ.30
సన్నవి : రూ.20
పండ్లు : రూ.10



సాక్షి Smart Economic Display Advertisement Feature

చెన్నై హాస్పిటల్స్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్
ప్రశాంత్ ఫెర్టిలిటి రీసర్చ్ సెంటర్, చెన్నై PFRC
IVFలో 40 సం॥ల అపార అనుభవం కలిగి, సుమారు 50,000ల మందికి పైగా సంతాన ప్రాప్తి కలిగించిన, గత 25 సం॥లుగా నెల్లూరు జిల్లా ప్రజలకు అత్యధిక ఫలితాలను అందిస్తూ సుపరిచితురాలైన ప్రముఖ డాక్టరు



Dr.గీతా హరిప్రియ
MD., DGO., FRCOG (London)
INFERTILITY SPECIALIST



- చాలా సంవత్సరములుగా పిల్లలు కలగని వారికి
- ఎక్కువ సార్లు అబార్షన్లు అవుతున్న వారికి
- ఫెలోపియన్ ట్యూబ్స్‌లో బ్లాకేజ్ ఉన్నవారికి
- అండము, కణములు తక్కువగా ఉన్నా
- IUI, IVF/ ICSI, సరోగసి, డోనర్ ఎగ్ పద్ధతుల ద్వారా గర్భధారణ చేయబడును.

తేది : 31-08-2025 ఆదివారం ఉదయం 10 గం॥ నుండి సాయంత్రం 4 గం॥ వరకు
అపాయింట్‌మెంట్లు పరిమితం
CHIC 24-2/395, సరస్వతి నగర్, రత్నం హైస్కూల్ ఎదురుగా యూనియన్ బ్యాంక్ ప్రక్కన, మాగుంట లే-అవుట్, నెల్లూరు
ఫోన్: 93999 99990, 93999 99951
ప్రతి నెల మూడో ఆదివారం డా॥ గీతా హరిప్రియ నెల్లూరుకు విచ్చేయుదురు.

గంజాయి విక్రయాలపై దాడులు

- నలుగురి అరెస్ట్
- 6 కేజీల గంజాయి, ఆటో, నగదు స్వాధీనం



వివరాలను వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ దశరథరామారావు

నెల్లూరు(క్రైమ్): గంజాయి విక్రయాలపై నెల్లూరు సంతపేట పోలీసులు దాడులు చేశారు. నలుగురిని అరెస్ట్ చేశారు. సోమవారం సంతపేట పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ జి.దశరథరామారావు వివరాలను వెల్లడించారు. కపాడిపాళెం రాయపువారి వీధికి చెందిన షేక్ సుభానీ, షేక్ సిరాజ్ దంపతులు కొంతకాలంగా విశాఖ ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి కొనుగోలు చేసి నెల్లూరు నగరంలో విక్రయించి సొమ్ము చేసుకోసాగారు. పలుమార్లు పోలీసులకు చిక్కి జైలుపాలయ్యారు. 2023 మే నెలలో పోలీసులు సుభానీపై పీడీ యాక్ట్ ప్రయోగించారు. ఆమె భర్తపై సుమారు ఎనిమిది కేసులున్నాయి. అయినా వారు మారలేదు. విశాఖ ఏజెన్సీ నుంచి కేజీ గంజాయి రూ.1,000 చొప్పున కొనుగోలు చేసి నెల్లూరుకు తీసుకొస్తున్నారు. వాటిని 5, 10 గ్రాముల ప్యాకెట్లుగా చేసి రూ.150, రూ.300 చొప్పున విక్రయిస్తున్నారు. కొందరికి హోల్‌సేల్‌గా సైతం అమ్ముతున్నారు. వీరి కదలికలపై సంతపేట పోలీసులు నిఘా ఉంచారు. ఆదివారం గంజాయి విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారం ఇన్‌స్పెక్టర్‌కు అందింది. ఆయన పర్యవేక్షణలో ఎస్సైలు బాలకృష్ణ, సుల్తాన్‌బాషా తమ సిబ్బందితో కలిసి వారి ఇంటివద్ద దాడులు చేశారు. దంపతులిద్దరితోపాటు గంజాయిని విక్రయాలకు తరలిస్తున్న అదే ప్రాంతానికి చెందిన కె.జ్యోతి, నెల్లూరు రూరల్ మండం కోడూరుపాడు గ్రామం కల్లికాలనీకి చెందిన ఆటో డ్రైవర్ షేక్ మీరాను అదుపులోకి తీసుకున్నారు. వారినుంచి 6.350 కేజీల గంజాయి, రూ.22,500 నగదు, ఆటో స్వాధీనం చేసుకున్నారు. స్టేషన్‌కు తరలించి విచారించగా నెల్లూరు నగరంలో విక్రయాలకు పాల్పడుతున్నట్లు వెల్లడించడంతో అరెస్ట్ చేశారు. నిందితులు చెడు వ్యసనాలకు బానిసై నగదు కోసం గంజాయి విక్రయిస్తున్నట్లుగా ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ చూపిన ఇన్‌స్పెక్టర్, ఎస్సైలు, సిబ్బంది జి.శ్రీహరి, జి.సుబ్బారావు, షేక్ అల్లాభక్షు, ఎస్.సురేంద్రబాబు, గోపీ, శ్రీకాంత్, పి.కుమారి, సీహెచ్ అనూషను ఎస్పీ కృష్ణకాంత్ అభినందించారు.

ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా..

- జారి వాహనం కింద పడి వృద్ధురాలి మృతి



అంకమ్మ మృతదేహం

సోమశిల: చేజర్ల మండల పరిధిలోని కాకివాయి జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతిచెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. మండలంలోని బిల్లుపాడు ఎస్సీ కాలనీకి చెందిన నల్లు అంకమ్మ (72) కుమారుడితో కలిసి కలువాయిలోని ఆస్పత్రికి బయలుదేరింది. కాకివాయి వద్ద నెల్లూరు నుంచి వచ్చిన బస్సును ఎక్కుతుండగా ఒక్కసారిగా కదిలింది. ఈ క్రమంలో ఆమె జారి బస్సు కింద పడి అక్కడికక్కడే చనిపోయింది. సమాచారం అందుకున్న చేజర్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	: రూ.108
లేయర్	: రూ.118
బ్రాయిలర్ చికెన్	: రూ.200
స్కిన్‌లెస్ చికెన్	: రూ.220
లేయర్ చికెన్	: రూ.200

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

- మార్క్‌ఫెడ్ అధికారులకు షోకాజ్ నోటీసులు

నెల్లూరు(పొగతోట): కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఎరువుల దుకాణాల్లో ప్రత్యేక బృందాలు సోమవారం తనిఖీలు చేశాయి. నెల్లూరులో ఏపీ మార్క్‌ఫెడ్ సంస్థ ఎరువుల నిల్వలు, స్టాక్ రికార్డులు సక్రమంగా నిర్వహించడం లేదని పరిశీలనలో తెలిసింది. అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సాయివసుధ దుకాణంలో ఎలాంటి పత్రాలు లేకుండా రూ.4 లక్షలు విలువైన ఎరువులను గుర్తించి కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో భూసార పరీక్ష కేంద్రం ఏడీఏ కన్నయ్య, మండల వ్యవసాయ శాఖాధికారి నాగమోహన్ పాల్గొన్నారు.

వచ్చే నెలలో కసుమూరు దర్గా గంధ మహోత్సవాలు

వెంకటాచలం: దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కసుమూరులోని మస్తాన్‌వలీ దర్గా 248వ గంధ మహోత్సవాలు వచ్చే నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి నిషాన్ ఫాతేహా కార్యక్రమాన్ని ఆదివారం అర్ధరాత్రి నిర్వహించారు. దర్గా ముజావర్లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు గంధం పంపిణీ చేశారు. ఈనెల 30వ తేదీన కంభల్ ఫాతేహా, సెప్టెంబర్ 18 నుంచి 20 తేదీ వరకు గంధ మహోత్సవాలు వైభవంగా జరుగుతాయని ముజావర్లు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICES

GOLD FINANCE
■ MVS Gold బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి కొనబడును. Opp. సాయిబాబా గుడి, వేదాయపాళెం, Nlr. 9346332303, 9281458813. [NA-11353]

WANTED
■ Wanted Lady Doctor. Qualification; MBBS/BHMS/BAMS with 1-2 yrs Experience in Gynaecology. Contact: Dr.S.Andal Bhaskar, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Ph: 99088 54316. 0861-2328914. [NA-2912]
■ అంజనా ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పని చేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్లు మరియు మార్కెటింగ్ మేనేజర్లు కావలెను. సంప్ర॥ 8978978936 [NA-24365]
■ Personal Loans ఆఫీస్ నందు Executive కావలెను. No targets, Two wheeler must, Quf - Inter, Age & below 25, Nellore Local candidates. Sal - 15000/-. 8885802000. [NA-24363]
■ నెల్లూరు రైల్వేఫీడర్స్ రోడ్డులోని ప్రముఖ ఆక్వా కంపెనీలో పనిచేయుటకు ఆఫీస్ హెల్పర్స్ కావలెను. (M/F). వివరాలకు సంప్రదించండి. సెల్ : 97032 27878. [NA-7097]
■ కన్సల్టెన్సీ కాదు.VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు,RMP &డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.9014885406 [HA-16129]
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి, ఫుడ్. జీ : 18K. Ph: 9640400073, 9160900024 [SCA25007487]
■ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, నెల్లూరు జిల్లాలో పని చేయుటకు MBA / డిగ్రీ అర్హత కలిగిన 29సం॥ గల యువకులు కావలెను. జీతం: 17000 + ఇన్‌సెంటివ్ + టూ వీలర్ మస్ట్. Venkatasureshbabu.r@shriramfinance.me. సంప్రదించండి: 8008802378, 90105 32323. [NA-1887]

CHANGE OF NAME
I, DUTTAPATI DHARUNI BHARATHI (New Name) Wife of DUTTAPATI PARANDHAMA REDDY, residing at Pamulavaripalem,Chinthopu Post, Indukurupeta Mandal, SPSR Nellore District, Andhra Pradesh, hereby stated that I have changed my name from DUTTHAPATI DHARUNIBHARATHI (old name) to DUTTAPATI DHARUNI BHARATHI (new name) Wife of DUTTAPATI PARANDHAMA REDDY as per affidavit sworn before the Notary, Nellore on 25-8-2025.

■ నెల్లూరు టౌన్ లోని ఆడిటర్ ఆఫీసు లో పనిచేయుటకు బికాం కంప్యూటర్స్ లేదా కామర్స్ డిగ్రీ గల (అబ్బాయిలు మాత్రమే) అకౌంటెంటు కావలెను. మీ వివరాలు పంపగలరు. Raghavendra Rao SVS, Advocate and gst consultant, Upstairs IDBI Bank, 1st Floor, Opp VR College. Nellore. Cell: 94402 75175 [NA-4084]
■ కొత్తగా ప్రారంభమవుతున్న ఒక ప్రతిష్ఠాత్మక టెక్స్‌టైల్ మరియు రెడీమేడ్ దుకాణానికి కింది పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు అవసరం:, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, క్యాషియర్, హెల్పర్లు & హౌస్ కీపింగ్ స్టాఫ్. ప్రదేశం: మినీ బైపాస్, అమ్మ ఫర్నిచర్ మాల్ ప్రక్కన, పూర్తి సమయ ఉద్యోగాలు – ఆకర్షణీయమైన జీతం మరియు ప్రోత్సాహకాలు ఇవ్వబడతాయి. టెక్స్‌టైల్ లేదా గార్మెంట్స్ రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం, సంప్రదించండి. సెల్ : 87906 06068. [NA-24369]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.